టీ హబ్ ఎన్ఈసీ ప్రతినిధుల సందర్శన

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ప్రముఖ టెక్నాలజీ ఎన్ఈసీతో కలిసి పని చేస్తామని టీ హబ్ సీఈఓ ఎం.ఎస్.రావు తెలిపారు. ఎన్ఈసీ నెట్‌వర్స్ అండ్ సిస్టం ఇంటిగ్రేషన్ కార్పొరేషన్ సీనియర్ మేనేజర్ టెట్‌సూ ఓకుడ టీ హబ్‌ను సందర్శించి స్టార్టప్ కార్యకలాపాలపై చర్చించారని తెలిపారు. టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌గా ఉన్న టీ హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్‌లకు ఉపయోగపడేలా ఆయా పరిశ్రమలకు చెందిన నిపుణులతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, అదేవిధంగా జపాన్‌కు చెందిన కంపెనీ టీహబ్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందన్నారు. ఎన్ఈసీ అనుబంధ సంస్థగా ఉన్న ఎన్ఈఎస్ఐసీ సంస్థ టెలీకమ్యూనికేషన్స్, ఐసీటీ, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌ను అందించడంతో ఎంతో అనుభవం ఉందని, అలాంటి సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా స్టార్టప్‌లకు ఎంతో మద్దతు లభిస్తుందన్నారు.

సాఫ్ట్‌వేర్ కోర్సులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

కాచిగూడ,జూలై 21: నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు. కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 100కు పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ కోర్సులు, ఆర్కిటెక్ట్, సెక్యూరిటీ విభాగం, డేటాసైన్స్, బిగ్‌డేటా, క్లౌడ్ కంప్యూటర్, జావా, ఒరాకిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, డిప్లొమా, పీజీ, ఇంజినీరింగ్ చదివిన యువతీ,యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9505800050, www.nationalskillacademy.inలో సంప్రదించవచ్చని కోరారు.

రుణంపై రణానికి సిద్ధం

రుణమాఫీపై అన్నదాతల ఆగ్రహం

- 30వేలు అర్హులుంటే 2,667 మందికే ..
- కలెక్టరేట్‌ను ముట్టడిస్తామంటున్న కర్షకులు

20 శాతానికి మించి కాని రుణమాఫీ

మేడ్చల్, జూలై 21(నమస్తే తెలంగాణ): రుణమాఫీ పథకం వర్తించని అన్నదాతలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 9 సహకార సంఘాల పరిధిలో గ్రామాల వారీగా 20 శాతానికి మించి రైతులకు రుణమాఫీ పథకం వర్తింపచేయని కారణంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 2,667 మంది రైతుల కుటుంబాలకు మాత్రమే రుణమాఫీ పథకం వర్తింపజేయడంతో జిల్లాలోని సహకార సంఘాల, గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేయడంతో అనేక మంది రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్న స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2018 నుంచి 2023 వరకు రైతులందరి రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి వర్తింపజేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల మంది రైతులు రుణమాఫీ పొందే అర్హులు ఉన్నప్పటికీ ఏ ప్రాతిపదికన 2,667 మంది రైతులకు రుణమాఫీ చేశారని ప్రశ్నిస్తున్నారు.

అర్హులందరికీ చేయాల్సిందే..

జిల్లాలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ కావాల్సిందే. లేదంటే రైతులు చేసే ఉద్యమానికి ప్రభుత్వానిదే బాధ్యత అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసేలా చూడాలని కోరారు. లేదంటే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రుణమాఫీ కాని రైతులందరూ సహకార సంఘాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. గ్రామాల వారీగా 20 శాతానికి మించి రైతులకు రుణమాఫీ చేయకపోడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంట పండించే రైతులందరికీ రుణమాఫీ చేశారని గుర్తు చేశారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాల్సిందే

రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే. మొదటి విడుతగా రూ.లక్ష లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ చాలా మందికి రుణమాఫీ కాలేదు. ఆందోళనకు గురవుతున్నాం. రైతు సంఘాల నాయకులు, సొసైటీలు, బ్యాంకులకు ఫోన్ చేస్తే మీకేందుకు రాలేదని అడుగుతున్నారు. ఈ గందరగోళానికి ప్రభుత్వం తెరదించాలి.

– మహేశ్, రైతు, గోసాయిగూడ

మాటలకు, చేతలకు పొంతన లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు, చేతలకు పొంతన లేకుండా ఉంది. రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి, మొదటి విడుతగా రూ.లక్ష లోపు రుణాలు ఉన్న వారికి మాఫీ అని చెప్పింది. చాలా మందికి రుణమాఫీ కాలేదు. అర్హులైనప్పటికీ తమకెందుకు రాలేదని అడుగుతున్నారు. రైతుల తరుపున పోరాటం చేస్తాం.

– దయానందర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

ఇచ్చిన మాటకు కట్టుబడాలి

ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడాలి. మొదటి విడుతలో రూ.లక్షలోపు రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించి చాలా మందికి చేయలేదు. ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాల్సిందే. రుణమాఫీ కాకపోవడంతో రైతులందరం ఆవేదనకు గురవుతున్నాం. అన్నదాతల సందేహాలను తీర్చేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించండి.

– కృష్ణ, రైతు, రాంపల్లి

నిబంధనలతో ఆగమవుతున్నం..

రుణమాఫీలో ఎలాంటి నిబంధనలు పెట్టొద్దు. అన్ని రకాల రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ వర్తింప చేయాలి. నిబంధనలతో కొంతమంది రైతులకు మాత్రమే లాభం చేకూరుతుంది. మిగతా వారందరం ఇబ్బందులు పడుతున్నాం. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి. కొం తమందికే రుణమాఫీ చేయడం సరి కాదు.

– ఆంజనేయులు, రైతు, కొర్రెముల

మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మీర్‌పేట గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

అవిశ్వాసంలో నెగ్గిన మేయర్, డిప్యూటీ మేయర్లకు ఎమ్మెల్యే ప్రశంసలు

బడంగ్‌పేట్, జూలై 21 : మహేశ్వరం నియోజకవర్గం పరిధి మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికార పక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గి మరోమారు మీర్‌పేట గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని నిరూపించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అవిశ్వాసంలో గెలిచి పార్టీ పేరును ఉన్నత స్థానంలో నిలిపిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను, నాయకులను శాలువాతో సన్మానించారు. ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు.

రాజకీయ పార్టీలు ప్రజలతో మమేకమవ్వాలి

మాదాపూర్, జూలై 21: కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో నీలం రాజశేఖర్‌రెడ్డి స్మారక ఉపన్యాసం, అసమాన భారతం, ఆర్థిక, రాజకీయ పార్శ్వాలపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ పొలిటికల్ ఎకానమిస్ట్, డాక్టర్ పరకాల ప్రభాకర్ విచ్చేసి మాజీ భారత రాయభారి, ఎన్ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్, డాక్టర్ సురేశ్ బాబుతో పాటు సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు నారాయణ, పల్లా వెంకట్‌రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. కాలం మారుతున్నప్పుడు దేశంలో ద్రవ్యోల్బణంలో మార్పులు చోటుచేసుకోవడంతో పాటు ఆర్థిక పరిస్థితి మారుతుంటుందన్నారు. ఒకప్పుడు లీటరు పెట్రోల్ రూ. 60 ఉంటే ఇప్పుడు రూ. 100 దాటిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని వేలమంది వలస కార్మికులు ఉపాధి వెతుక్కునే క్రమంలో ఒకచోట నుంచి మరొక చోటకి తరలివెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు, కోశాధికారి చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకం

జూబ్లీహిల్స్,జూలై21: తెలుగులో ఇంగ్లిష్ ఉచ్చారణను స్పష్టంగా నేర్చుకునే మెళకువలతో పాటు తెలుగు వివరణలతో 751 పేజీల స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాన్ని ఆన్‌లైన్‌లో ఉచితంగా పొందవచ్చని రచయిత విశ్వనాథ కుటుంబరావు తెలిపారు. ప్రాథమిక విద్యార్థి నుంచి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా తెలుగు వివరణతో ఈ స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు స్పోకెన్ ఇంగ్లిష్ మీద వర్క్‌షీట్స్, వీడియో పాఠాలు, ఆడియో పాఠాలు 'ఉపకారి.ఇన్' వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు తెలిపారు. ఈ వెబ్‌సైట్ నుంచి స్పోకెన్ సంస్కృతం, హిందీ, వ్యక్తిత్వ వికాసాలతో పాటు 32 స్వీయ సేకరణ ఇంగ్లిష్ పుస్తకాలు పొందవచ్చన్నారు.

జయరాజ్‌కు మంత్రి పొన్నం పరామర్శ

ఖైరతాబాద్, జూలై 21 : కవి, గాయకుడు, పాటల రచయిత జయరాజ్‌ను నిమ్స్ దవాఖానలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం పరామర్శించారు. జయరాజ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జయరాజ్ త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

కమ్మరి, వడ్రంగిల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి,జూలై 21: కమ్మరి, వడ్రంగి, కుల వృత్తుల సమస్యలను పరిష్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో కమ్మరి, వడ్రంగి, కుల వృత్తుల సమస్యలపై మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యాసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కుల వృత్తులపై అధారపడి జీవిస్తున్న ప్రతి కుటుంబానికి రూ. 20లక్షల లోను ఇవ్వాలని, ఫెడరేషన్‌కు రూ. 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ విశ్వకర్మలు లేకపోతే

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య

మానవ కల్యాణం లేదని, విశ్వకర్మలకు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. కానీ విశ్వకర్మలు కుటుంబాలు ఆత్మ హత్యలు చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, గౌరవ అధ్యక్షుడు కుందారం గణేశ్ చారి, బాలాచారి, ప్రధానకార్యదర్శి రాళ్లబండి విష్ణుచారి, తెలంగాణ విశ్వ బ్రాహ్మణ , విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్ మోహన్ ఆచార్య, సంఘం కోశాధికారి తాటి కొండ శ్రీరాములు చారి తదితరులు పాల్గొన్నారు.

పతంజలి గురు పూర్ణిమ మహోత్సవం

జూబ్లీహిల్స్,జూలై21: గురు పూర్ణిమ గురు శిష్యుల పవిత్ర సంప్రదాయానికి చిహ్నం అని పతంజలి యోగ్‌పీఠ అధ్యక్షుడు స్వామి బిల్డర్‌జీ మహారాజ్, ఆచార్య బాలకృష్ణజీ మహారాజ్ అన్నారు. ఆదివారం పతంజలి ఆధ్వర్యంలో వెల్‌నెస్ యోగాపీఠ్-2లో ఉన్న యోగా భవన్ అకాడమీలో గురు పూర్ణిమ మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. గురు పూర్ణిమతో పవిత్రతను పెంపొందించుకుని విజయవంతమైన ఆధ్యాత్మిక జీవితాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విద్వత్‌ల సేవా అధిపతులు, సాధువులు, విద్వత్ విభాగాధిపతులు, సనాతన యోగ్‌పీఠ్ సంబంధిత విద్యార్థులు పాల్గొన్నారు.

చికాగోలో సంపూర్ణ భగవద్గీత పారాయణం

జూబ్లీహిల్స్,జూలై21: భగవద్గీతను వేలాదిమంది భక్తులు ఒకేసారి చదవడం అనిర్వచనీయమైన అనుభూతినిచ్చిందని పూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం అమెరికాలోని చికాగో నగరంలోని నౌ ఎరీనా స్టేడియంలో పదివేల మందికి పైగా భక్తులు ఒకే కంఠంతో సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లినాయస్ గవర్నర్ జూలియానా స్టార్జోన్, స్టేట్ సెక్రటరీ అలెక్సీ గియానౌలియాస్, సెనేటర్ క్రిష్టినా కాస్ట్రోస్టేట్, స్టేట్ సెనేటర్ అరియన్ జాన్సన్, మేయర్ బిల్‌తో పాటు ఆయా నగర మేయర్‌లు, ప్రముఖులు హాజరయ్యారు.

రోడ్డు వద్దు.. బస్తీ దవాఖాన కావాలి

చిక్కడపల్లి, జూలై21 గాంధీనగర్ డివిజన్ శాంతియువజన సంఘం బస్తీలో ఉన్న 40 గజాల స్థలంలో ఓ ఇంటి యజమానికి మేలు చేసే విధంగా జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు వేయాలని చూస్తున్నారని బస్తీ వాసులు ఆరోపించారు. న్యాయవాది ఈద సాయి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన సంఘం సభ్యులు పెంటయ్య, రాజు యాదవ్, ఎండీ షాబుద్దీన్‌లతో కలిసి మాట్లాడారు. తమ బస్తీ సంఘం ఆధ్వర్యంలో 40 గజాల స్థలంలో బస్తీ దవాఖాన నిర్మించాలని చాలా రోజుల నుంచి జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నామన్నారు. సంఘం నాయకులు వేణుగోపాల్ యాదవ్, శివకుమార్, గనేశ్, వెంకటేశ్, నూరుద్దీన్ పాల్గొన్నారు.

త్యాగరాయ గానసభ నాణ్యత బాగుంది

మాట్లాడుతున్న త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళా జనార్దన్ మూర్తి

చిక్కడపల్లి, జూలై 21: చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయగానసభ నిర్మాణం నాణ్యత బాగానే ఉందని జేఎన్‌టీయూ సర్టిఫికెట్ ఇచ్చిందని గానసభ అధ్యక్షుడు కళా జనార్దన్ మూర్తి తెలిపారు. ఆదివారం గానసభలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్యాగరాయ గాన సభ భవనం నాణ్యత ప్రమాణాలపై జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ(హైదరాబాద్) వారి సూచనలు కోరామని పేర్కొన్నారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ శాఖకు చెందిన పది మంది నిపుణుల బృందం గానసభను పరిశీలించి నిర్మాణానికి ఎలాంటి ప్రమాదం లేదని ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్లు తెలిపారు. గానసభ కార్యవర్గ సభ్యులు శంకర నారాయణ, చక్రపాణి, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫౌండర్స్ ల్యాబ్ మొదటి వార్షిక వేడుకల్లో పాల్గొన్న ఐటీ,పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్

స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకే టీ హబ్

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): విద్యార్థులు ఇంజినీరింగ్ దశ నుంచే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మీద అవగాహన పెంచుకునేలా ఫౌండర్స్ ల్యాబ్ చేస్తున్న కృషి మంచి ప్రయత్నమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్ అన్నారు. ఆదివారం టీ హబ్‌లో ఫౌండర్స్ ల్యాబ్ మొదటి వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జయేశ్ రంజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి టీ హబ్ వంటి సంస్థను ప్రారంభించిందన్నారు. స్టార్టప్‌ల ఏర్పాటు తర్వాత వారు ఎదుర్కొనే ఒడిదుడుకులను నివారించడానికి ఫౌండర్స్ ల్యాబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఈవై కార్పొరేట్ సంస్థ ప్రతినిధి జయేశ్ సంఘ్వీ, ఫౌండర్స్ ల్యాబ్ సీఈఓ కాసరగడ్డ శకుంతల, టీ హబ్ సీఈఓ ఎం.ఎస్.రావు, వివిధ ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు, స్టార్టప్ నిర్వాహకులు, మెంటార్లు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల హామీలు నిలబెట్టుకోండి

ఖైరతాబాద్, జూలై 21 : గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని దౌత్య వేత్త, టీపీసీసీ ఎన్ఆర్ఐ చైర్మన్ వినోద్ కుమార్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికి పండ్లతో కలిసి ఆయన మాట్లాడుతూ తుక్కుగూడ సభలో నాడు రాహుల్, ప్రియాంక గాంధీ సమక్షంలో ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గల్ఫ్‌కార్మికుల సంక్షేమానికి పాటుపడుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోపు గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయ విధానం, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గల్ఫ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్ రెడ్డి, టీపీసీసీ ఎన్ఆర్ఐ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభ

రవీంద్రభారతి, జూలై 21: దేశ వ్యాప్తంగా బీసీల కులగణన చేపట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆగస్టు 7న పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభకు ఓబీసీలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల జాజుల శ్రీనివాస గౌడ్ కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు జరిగే ఆగస్టు 7ను మండల్ డేగా పురస్కరించుకొని ఈ మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో బీసీ నేతలు కుల్కచర్ల శ్రీనివాస్,మనిమంజరి, భాసర్ మేరు, గౌతమి, మహేశ్ పాల్గొన్నారు.

గోల్కొండ ఎల్లమ్మకు ఘనంగా బోనం

మెహిదీపట్నం, జూలై 21: గోల్కొండ జగదాంబిక అమ్మవారికి 5వ బోనం పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో గోల్కొండ కోటకు చేరుకొని అమ్మవారికి బోనం, తొట్టెలు సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తులు, పోతరాజుల విన్యాసాలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కాంతా అర్వింద్ మహేశ్ కుమార్, ఆలయ ఈఓ శ్రీనివాస రాజు పాల్గొన్నారు. గోల్కొండ ఏసీపీ ఫయాజ్ ఆధ్వర్యంలో పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

యాక్షన్‌లోకి హైడ్రా..!!

- విపత్తు నిర్వహణ, ఆస్తుల రక్షణగా చర్యలు
- హైడ్రా బలోపేతానికి కసరత్తు
- ఔట్‌సోర్సింగ్‌లో 1490 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ) : విపత్తు నిర్వహణ, ఆస్తుల రక్షణగా ఏర్పాటైన హైడ్రా యాక్షన్‌లోకి దిగింది. జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)గా పేర్కొంటూ ప్రభుత్వం ఆ ప్రాంతం వరకు విపత్తు నిర్వహణ తదితర అధికారాలతో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుతో ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పార్కులు, లే అవుట్‌లు, ఖాళీ ప్రదేశాలు, ఆట స్థలాలు, చెరువులు, నాలాలు, భూభాగాలు, రోడ్లు, క్యారేజ్‌వేలు, ఫుట్‌పాత్‌లు తదితరమైన వాటిని కబ్జాల నుంచి పరిరక్షించడం హైడ్రా విధులుగా పేర్కొంటూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగానే ప్రజలను విపత్తుల నుంచి రక్షించేందుకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, చెరువుల కబ్జాలను నియంత్రించడం, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకునేందుకు హైడ్రా చీఫ్ ఏవీ రంగనాథ్ గడిచిన కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి చెరువులు, పార్కుల అక్రమార్కులపై చర్యలకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పోలీస్ శాఖ నుంచి రెగ్యులర్‌గా 188 మంది ఉన్నారు. కొత్తగా ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన 1490 పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వానికి హైడ్రా ప్రతిపాదనలు సమర్పించారు. త్వరలోనే పూర్తి స్థాయి సిబ్బందితో హైడ్రాను మరింత బలోపేతం చేయనున్నారు.

హైడ్రాకు పర్మినెంట్ ఉద్యోగుల జాబితా ఇలా

ఆఫీసర్ ర్యాంకు	క్యాడర్	డిపార్ట్‌మెంట్	మొత్తం పోస్టులు
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్	ఐపీఎస్	పోలీస్	1
ఎస్పీ (సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్)	ఐపీఎస్	పోలీస్	1
సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్	నాన్ క్యాడర్	పోలీస్	2
అడిషనల్ ఎస్పీ	–	–	3
డిప్యూటీ ఎస్పీ	–	–	3
ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్	–	–	6
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్	–	–	6
పోలీస్ కానిస్టేబుల్స్	–	–	20
హెడ్ కానిస్టేబుల్స్	–	–	4
హోం గార్డ్స్	–	–	88

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ ఫైర్ డిపార్ట్‌మెంట్		
అడిషనల్ డైరెక్టర్	ఫైర్ సర్వీస్	1
రీజినల్ ఫైర్ ఆఫీసర్	ఫైర్ సర్వీస్	2
డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్	ఫైర్ సర్వీస్	4
అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్	ఫైర్ సర్వీస్	1
స్టేషన్ ఫైర్ ఆఫీసర్	ఫైర్ సర్వీస్	12
ఎన్‌ఫోర్స్‌మెంట్		
డిప్యూటీ సిటీ ప్లానర్	టౌన్ ప్లానింగ్	3
అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఇంజినీరింగ్		
ఏఈ/ఏఈఈ/టీపీఎస్/టీపీబీఓ	ప్లానింగ్	14

స్పెషల్ ప్రొటెక్షన్ సెల్		
ఎస్పీఎఫ్ ఫ్ల